# పీహెచ్‌సీలలో
# 81 జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు

## ఏపీపీఎస్సీ ద్వారా భర్తీకి ఆదేశాలు

**సాక్షి, హైదరాబాద్:** రాష్ట్రంలో 13వ ఆర్థిక సంఘం నిధులతో ఏర్పాటు చేసిన 81 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జూనియర్ అసిస్టెంట్ పోస్టుల నియామకానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఒక్కో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఒక్కో జూనియర్ అసిస్టెంట్ చొప్పున 81 మందిని నియమించాలని వైద్య ఆరోగ్యశాఖకు ఆదేశాలిచ్చింది. నియామకాల బాధ్యతను వైద్య ఆరోగ్యశాఖ కాకుండా ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ)కి ఇవ్వాలని సూచించింది. మొత్తం ఖాళీలు, లోకల్ కేడర్, జిల్లా కేడర్, జోనల్ కేడర్ వంటి వివరాలన్నీ తక్షణమే ప్రభుత్వానికి సమర్పించాలని ఆరోగ్యశాఖను ఆదేశించింది. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ (గ్రూప్ ఎ, బి, సి, డి) కేటగిరీల వారీగా వివరాలివ్వాలని, గతంలో రోస్టర్ ఎక్కడ వరకూ ఆగిందో తిరిగి అక్కడనుంచే ఈ నియామకాల ప్రక్రియ ప్రారంభించాలని పేర్కొంది. ఈ పోస్టులను జూనియర్ అసిస్టెంట్‌లని పిల్చుకున్నా.. ఏపీపీఎస్సీ నియామకాల్లో మినిస్టీరియల్ సిబ్బందిగా ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా ఈ కొత్తగా వచ్చిన 81 పీహెచ్‌సీలకు మాత్రమే పోస్టులు మంజూరయ్యాయి.